సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 30, డిసెంబర్ 2024 పేజీలు - 8

# ఎల్లమ్మ ఆలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు



కనగల్, మేజర్‌న్యూస్ ః మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్దగల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం సాయంత్రం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలెక్టర్‌ను, కుటుంబ సభ్యులను ఆలయ సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలో పూజలు చేపట్టారు. ఆలయ అర్చకులు గోత్రనామాలు చదివి తీర్థప్రసాదాలు అందజేసారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చీదేటి వెంకట్‌రెడ్డి, ఆర్ఐ సునిత, కార్యదర్శి పద్మ, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నల్గొండ అర్బన్ కాలనీలో నిర్మిస్తున్న డబల్ బెడ్ రూమ్

# ఇండ్ల మరమ్మతులను జనవరి 15 లోపు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

నల్గొండ అర్బన్ కాలనీలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీ సముదాయంలో చిన్న చిన్న మరమ్మతులన్నింటిని జనవరి15 లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ఆదివారం ఆమె సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం వెనకవైపు నిర్మిస్తున్న నల్గొండ అర్బన్ కాలనీ లోని ఇండ్లను తనిఖీ చేశారు. ఇది వరకే నిర్మించిన ఇళ్లలో చిన్న చిన్న రిపేరీలకు సంబంధించి అంచనాలను రూపొందించి జనవరి 15 లోపు పూర్తి చేయాలన్నారు. అలాగే అర్బన్ కాలనీలో మౌలిక వసతులకు సంబంధించి తాగునీటి సరఫరా, మురుగునీటి పనులు,విద్యుత్తు తదితర పనులన్నింటిని పూర్తి చేయాలని ఆదేశించారు. కాగా ఈ కాలనీలో సుమారు 550 గృహాలు జి ప్లస్ టు మోడల్‌లో నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అధికారులు ఇదివరకే నిర్మించిన ఇండ్లను బ్లాకుల వారిగా చిన్న చిన్న డ్యామేజీల మరమతులను పరిశీలించారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గృహ నిర్మాణం పీడీ రాజకుమార్, పంచాయతి రాజ్ ఎస్ ఈ తిరుపతయ్య, ఈ ఈ పిఆర్ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలో పథకాలలో నాణ్యత ప్రమాణాలను పాటించాలి

### - కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో ఉన్న 658 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పథకం అమలు తీరును, జిల్లా అధికారులు, జిల్లా ప్రత్యేక అధికారులు, మండల అధికారులు పరిశీలించనున్నారు. పాఠశాలలో మెనూ ప్రకారం విద్యార్థులకు వంట చేస్తున్న విధానాన్ని పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. మంచినీరు, వంట పాత్రలు, పరిసర ప్రాంతాలు, నాణ్యత ప్రమాణాలు పాటించడం జరుగుతుందా లేదా అని జిల్లా స్పెషల్ అధికారులు, మండల అధికారులు పరిశీలించనున్నారు. మధ్యాహ్నం భోజనాన్ని పథకాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కమిటీ పర్యవేక్షించడం జరుగుతుందా, వండిన వంటను రుచి చూసి విద్యార్థులకు వడ్డించడం జరుగుతుందా లేదా అని పరిశీలించనున్నారు. పరిశీలించగా, ఇంకా మిగిలి ఉన్న పాఠశాలలను 31వ తేదీన కూడా పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం రెసిడెన్షియల్ స్కూల్స్, పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ, హాస్టల్లో చదువుతున్న పిల్లలకు, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు హెల్త్ చెకప్‌లు నిర్వహించడం జరుగుతుందని, డాక్టర్స్ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, స్క్రీనింగ్ అనంతరం విద్యార్థులకు ఏమైనా పెద్ద అనారోగ్య సమస్యలు ఉంటే హాస్పటల్‌కు రిఫర్ చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లాలో 85 హాస్టల్స్‌లో

మిగతా 2లో

### తెలంగాణ - ఆంధ్ర సరిహద్దుల్లో

# గంజాయి చాక్లెట్లు పట్టివేత

### భువనేశ్వర్ నుండి హైదరాబాద్‌కు

### ప్రైవేట్ బస్సులో తరలిస్తున్న నిందితులు

### సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద ఎక్సైజ్ పోలీసుల తనిఖీ



కోదాడ, మేజర్‌న్యూస్ : తెలంగాణ -ఆంధ్ర సరిహద్దుల్లో చెక్ పోస్ట్ వద్ద ఆదివారం కోదాడ ఎక్సైజ్ పోలీసులు చేసిన తనిఖీల్లో భారీగా గంజాయి చాక్లెట్లు పట్టుబడ్డాయి. వివరాల్లోకెళితే కోదాడ ఎక్సైజ్ తమ తనిఖీల్లో భాగంగా విజయవాడ వైపు నుండి వస్తున్న ఓ ప్రైవేట్ ట్రావెల్ బస్సులు ఆపి తనిఖీ చేశారు. ఆ బస్సులో సీట్ల కింద దాచిన బ్యాగులను అనుమానం వచ్చి తనిఖీ చేయగా అందులో గంజాయి చాక్లెట్లు పట్టు పడ్డాయి. వెంటనే గంజాయి చాక్లెట్ తరలిస్తున్న ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. వారి వద్ద ఉన్న బ్యాగులో గంజాయి చాక్లెట్లు ఉన్నట్లు తెలిపారు. హిందుత్వం నాకు కూడా తీసుకొని విచారణ చేస్తున్నామని తెలిపారు.

### నల్గొండ పట్టణంలో డిసెంబర్ 31 ఉద్దేశించి

# అర్ధరాత్రి పకడ్బందీగా ఆపరేషన్

- కె.శివరాం రెడ్డి, డీఎస్పీ
- అర్ధరాత్రి ఆవారాగా తిరుగుతున్న 154 మందిని అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్
- 88 బైకులు, 6 కార్లు, 15 ఆటోలు, 78 సెల్‌ఫోన్‌లు స్వాధీనం
- 54 డ్రంకెన్ డ్రైవ్ కేస్‌లు నమోదు









**నల్గొండ జిల్లా బ్యూరో**

శనివారం అర్ధరాత్రి నల్గొండ పట్టణంలో జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశానుసారం, నల్గొండ డీఎస్పీ కె.శివరాం రెడ్డి పర్యవేక్షణలో వన్ టౌన్, టూ టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు సిఐలు 15 మంది ఎస్ఐలు, 98 మంది కానిస్టేబుల్ మొత్తం 13 చెకింగ్ బృందాలుగా 10 పెట్రోలింగ్ పార్టీలుగా నల్గొండ పట్టణాన్ని అష్టదిగ్బంధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రోడ్లపై అర్ధరాత్రి ఆవారాగా తిరుగుతూ అనుమానాస్పదంగా ఉన్న 154 మందిని అదుపులోకి తీసుకొని డిఎస్పీ కౌన్సిలింగ్ చేయడం జరిగింది. అలాగే వారి వద్ద నుండి 88 బైకులు, 6 కార్లు, 15 ఆటో లు, 78 సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. అలాగే తాగి వాహనం నడుపుతూ పట్టుబడిన 54 మంది పై డీడీ కేస్‌లు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే డిసెంబర్ 31 కార్యక్రమం ఉద్దేశించి, అర్ధరాత్రి అరుగుల (చబుత్ర) మీద బాతకానీలు కొడుతూ, రోడ్లమీద ఇష్టానుసారం బైకులపై తిరుగుతూ కాలనీ వాళ్లకు ఇబ్బందులకు గురిచేసిన, తాగి వాహనాలపై తిరుగుతూ రోడ్డు ప్రమాదాలకు గురి చేస్తున్న, గొడవలు సృష్టిస్తున్న, అనుమానస్పదంగా రోడ్లపై తిరుగుతున్న వారిని ఉపేక్షించేది లేదని డిసెంబర్ 31వ తారీఖు

మిగతా 2లో

సూర్య



### యాదగిరిగుట్ట పై

## దర్శన క్యూలైన్ గ్రిల్‌లో ఇరుక్కున్న బాలుడి తల



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : తోటి భక్తులు గమనించి గ్రిల్ నుండి బాలుడి తలను జాగ్రత్తగా బయటకు తీయడంతో తప్పిన ప్రమాదం. లక్ష్మీనరసింహస్వామి దర్శనం కోసం యాదగిరిగుట్టకు వచ్చిన బాలుడి కుటుంబ సభ్యులు. హైదరాబాద్ బోడుప్పల్‌కు చెందిన వారు నిన్న రాత్రి యాదగిరిగుట్ట దర్శనానంతరం వచ్చారు. ఉదయం ప్రత్యేక క్యూలైన్‌లో వేచి ఉన్న సమయంలో సంఘటన జరిగింది. తోటి భక్తులు స్పందించి ఆ రాడ్లను పక్కకు జరిపి ఇరుక్కున్న బాలున్ని బయటకు తీసారు.

## గుట్ట ఆలయ ఘాట్ రోడ్డులో బస్సు కారు ఢీ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రసిద్దపుణ్యక్షేత్రం అయిన యాదగిరి గుట్టఆలయ ఘాట్ రోడ్డులో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కొండపై నుండి క్రిందికి వస్తున్న ఆర్టీసీ బస్సు కొండపైకి వెళ్తున్న కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఆలయ ఎస్పీఎఫ్ పోలీస్ సిబ్బందిని వివరణ కోరగా మొదటగా ఆ వాహనాలను ఘాట్ రోడ్డు నుంచి తొలగించి వాటిని యాదగిరిగుట్ట కొండ కింద స్థానిక పోలీస్ స్టేషన్ వాళ్లకు తెలిపి ప్రమాద ఘటనపై విచారణ జరుపుతున్నామని తెలిపారు. ఎదురెదురుగా ఘాట్ రోడ్డులో వాహనాలు ఢీకొనడంతో వాహనాల ముందు భాగాలు దెబ్బతిన్నవి.

## కోదాడ పబ్లిక్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పబ్లిక్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం క్లబ్ ఆడిటోరియంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎన్నికల అధికారి ఎస్ ఆర్ కె మూర్తి సమక్షంలో సభ్యులంతా కలిసి ఏకగ్రీవంగా పాత కమిటీ నే కొనసాగిస్తూ తీర్మానించారు. అధ్యక్షులుగా గాయం పట్టాభి రెడ్డి, ఉపాధ్యక్షులు గా వేనేపల్లి సత్యనారాయణ, కార్యదర్శిగా బొల్లు రాంబాబు, జాయింట్ కార్యదర్శి చింతలపాటి శేఖర్, కార్యవర్గ సభ్యులుగా ఓరుగంటి రవి, గుండపునేని వేణుగోపాలరావు, గుడిబండ్ల రాజన్, కారుమంచి సత్యనారాయణ, పాశం నాగిరెడ్డి, పసుపులేటి నాగేశ్వరరావు, నర్రా వంశీకృష్ణ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గం క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ కోదాడ పబ్లిక్ క్లబ్‌కు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు.



## ఆలయంలో నిత్యారాధనలు

### క్యూలైన్లో బారులు తీరిన భక్తులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. ఆదివారం సెలవు రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారి ఆలయానికి విచ్చేశారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి రావడంతో ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి నెలకొంది. ఆలయ పరిసరాలు భక్తులతో కోలాహలంగా మారాయి. దీంతో ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు రెండు గంటల సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి దాదాపు గంట సమయం పడుతుంది. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. లడ్డు ప్రసాదం కౌంటర్లు, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, నిత్యా కళ్యాణం, కొండక్రింద కల్యాణ కట్ట, పుష్కరిణి, వాహనాల పార్కింగ్ వద్ద భక్తుల సందడి నెలకొంది.అలాగే ధనుర్మాసం ఉత్సవాల్లో భాగంగా తెల్లవారుజామున ఆండాళ్ అమ్మవారికి తిరుప్పావై కార్యక్రమం ఆలయ అర్చకులు నిర్వహించారు. తిరుప్పావై కార్యక్రమంలో మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మంగళ హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

## ముగ్గులతో నిరసనలు



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఎన్నికలలో ఇచ్చిన హామీని నెరవేర్చాలంటూ ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల సమ్మె ఈరోజుకి 20వ రోజు కొనసాగిన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట వివిధ రకాల ముగ్గులు వేసి నిరసన తెలిపారు. సమగ్ర శిక్షలో గల వివిధ విభాగాలను తెలియజేస్తూ గీసిన ముగ్గులు ఆకర్షించాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యోగులకి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన చిత్రాన్ని గీసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నిజంగా నాయకులు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి చాలీచాలని వేతనాలతో విద్యార్థినీ, విద్యార్థులకు విద్యాను అందించి, ప్రయోజకులుగా తయారు చేస్తూ దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నామని అన్నారు. మా జీవితాలలో వెలుగులు నింపాలంటే మా న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. మా కుటుంబాలను రోడ్లపైకి వేయకుండా మాకు రెగ్యులర్ చేసి, మా కుటుంబాలను ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు పాండరి, తిరుపతి, నాగార్జున, సంధ్యారాణి, కవిత, మోహనా చారి, బొల్లేపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అర్థరాత్రి పకడ్బందీగా ఆపరేషన్

(మొదటిపేజీ తరువాయి)

వరకు రెగ్యులర్‌గా ఈ డ్రైవ్ నిర్వహిస్తామని హెచ్చరించడం జరిగింది. అలాగే ఈ డిసెంబర్ 31వ తారీకు యాక్సిడెంట్, ఇన్సిడెంట్ ఫ్రీగా నల్గొండ పట్టణాన్ని చేయాలని ఆకాంక్షించారు. అలాగే ఇప్పుడు జరుగుతున్న నేరాలకు ముఖ్యంగా మైనర్లు, 30 సంవత్సరాల లోపు ఉన్నవాళ్లే అధికంగా ఉంటున్నారని, వీళ్లకు కౌన్సిలింగ్ చేసి మార్పు తీసుకొచ్చినట్లైతే చాలా నేరాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని తెలియజేశారు. నల్లగొండ పట్టణాన్ని నేర రహిత పట్టణంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని దీనికి పట్టణవాసులు సహకరించాలని కోరడం జరిగింది. రాత్రి పట్టుబడిన వారందరినీ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని టిటిఐ సెంటర్ నందు వారి తల్లిదండ్రుల సమక్షంలో, అర్థరాత్రి సమయంలో ఎలాంటి కారణం లేకుండా ఆవారాగా తిరగడం, తాగి వాహనం నడపడం వల్ల జరిగే నష్టాల గురించి మరొకసారి కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో సిఐలు రాజశేఖర్ రెడ్డి, రాజు, ఎస్ఐలు నాగరాజు, సైదులు, సురేష్, సందీప్, శంకర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలలో పథకాలలో నాణ్యత ప్రమాణాలను పాటించాలి

(మొదటిపేజీ తరువాయి)

రాత్రి నిద్రలో భాగంగా జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులు, మండల అధికారులు హాస్టల్‌కు వెళ్లి రోజు వారి మెనూ చార్టును పరిశీలించి, మెనూ ప్రకారం వంట చేయటం జరుగుతుందా లేదా అని, వండుతున్న వంటశాలపరిశీలించి, నాణ్యతప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అని, పరిసరాలు శుభ్రంగా ఉన్నాయని లేవా, అని పరిశీలించనున్నారు. జిల్లా యంత్రాంగం మొత్తం వారి వారికి కేటాయించిన హాస్టల్స్‌లలో రాత్రి నిద్ర కార్యక్రమంలో పాల్గొనున్నారని, జిల్లా కలెక్టర్, రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్, స్థానిక సంస్థల కలెక్టర్, జిల్లా స్థాయిలో ఉన్న అధికారులు, ప్రత్యేక అధికారులు, మండల అధికారులు సోమవారం సాయంత్రం వారికి కేటాయించిన హాస్టల్స్‌లో రాత్రి నిద్ర చేయడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఇరుముడి కట్టుకొని శబరికి బయలుదేరిన అయ్యప్ప స్వాములు

### అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన శబరి కొండ పరిసరాలు





చింతపల్లి, మేజర్‌న్యూస్ : గోడకొండ్ల రిజర్వాయర్ ఎదురుగా ఉన్న శ్రీ శబరి కొండ మణికంఠ స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములు ఇరుముడి కట్టుకొని శబరి మలకు బయలుదేరారు. మూడు వాహనాలతో బయలుదేరినట్లు గురుస్వాములు తెలిపారు. ఉదయము అయ్యప్పకు పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరము గురుస్వాములు ఇరుముడు కట్టారు. ఈ పూజ కార్యక్రమంలో గురు స్వాములు, మట్ట యాదయ్య, గురు స్వామి, పూజారి ప్రవీణ్ శర్మ, ధోతి సంతోష్, పుప్పాల వెంకటేశ్వర్లు, చింతపల్లి కాంటెస్ట్ జడ్పిటిసి యాచారం రవీందర్ గౌడ్, వారి కుటుంబ సభ్యులు, అయ్యప్ప స్వాములు తదితరులు ఉన్నారు.

## బోడ వేమనరావు కుటుంబాన్ని పరామర్శించిన కంచర్ల

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి. నల్లగొండ 39వ వార్డు గాంధీనగర్‌కు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బోడ వేమనరావు మాతృమూర్తి విమలమ్మ మరణించడంతో వారి నివాసంలో చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, బక్క పిచ్చయ్య, మెరుగు గోపి, బొనగిరి దేవేందర్, రంజిత్, కౌకురి విరాచారి, జాఫర్, మహేందర్ రెడ్డి, గణేష్ తదితరులు వెంట ఉన్నారు.



### ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా

# లక్ష రూపాయలు చెక్ ఇచ్చిన గుమ్మల మోహన్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా కేంద్ర ఆస్పత్రిలో మృతి చెందిన దామరచర్ల మండలం జైత్రతండకు చెందిన బాలింత ఆడావత్ రాజేశ్వరి కుటుంబానికి కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా రూ.1లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బురి శ్రీనివాస్ రెడ్డిలు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# సిపిఐ మహాసభను జయప్రదం చేయాలి

### మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్ గౌడ్



నూతనకల్, మేజర్‌న్యూస్ : నేడు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న సిపిఐ శత వార్షికోత్సవ మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ మండల పార్టీ కార్యదర్శి తోట్ల ప్రభాకర్ గౌడ్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శత వార్షికోత్సవ మహాసభను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సభకు మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల నుండి పార్టీ కార్యకర్తలు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో యానాల వెంకటరెడ్డి, మద్దెల రామ్మూర్తి, లింగయ్య, రవి, వెంకన్న పాల్గొన్నారు.

# తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సమావేశం



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి నియోజక వర్గ కేంద్రంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సమావేశం ఎలగందుల మల్లేష్ నేత నేతృత్వంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు సామ అంజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్నటువంటి 250 గజాల స్థలంలో ఇంటిని నిర్మించి ఇవ్వాలి అలాగే గౌరవపూర్వక పెన్షన్ ఇవ్వాలి రాష్ట్రస్థాయిలో 9 మందిని గుర్తించారు ప్రతి గ్రామంలో పదిమంది ఉద్యమకారులను గుర్తించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి మండలం నుండి ఉద్యమకారులు పాల్గొన్నారు. మొత్తం 100 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్గం మల్లయ్య, రఘునందన్ రెడ్డి, కొత్తగట్టు యాకయ్య సాయి కన్సర్ విజయ్ రామ్మూర్తి భాగ్యమ్మ భూపాల్ రెడ్డి సంజీవ సత్యనారాయణ వెంకన్న అన్ని మండలాల నాయకులు ఉద్యమకారులు పాల్గొన్నారు.

# ఘనంగా 18వ పడిపూజ



భువనగిరి, మేజర్‌న్యూస్ : శ్రీహరి హరి పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో పాత్రికేయుడు కోట్ల శ్రీనివాస్ యొక్క 18వ పడి పూజ కార్యక్రమం అత్యంత వైభవపితంగా ఆలయ ప్రధాన అర్చకులు నరేంద్ర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించబడింది దేవాలయ ఆనవాయితీ ప్రకారం 18వ పాదం చేసే స్వాములకు దేవాలయ కమిటీ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గురుస్వామి దిడ్డి సత్యం, రాములు, శ్రీను మేస్త్రి, చింత రవి, గాద శ్రీనివాస్, ఆలయ సేవాదళ్ స్వాములు, పడిపూజలో పాల్గొన్న దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



రాజాపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో శ్రీ రఘునాథ మార్కండేయ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఆదివారం ఎన్నుకున్నారు. పద్మశాలి సంఘం భవనంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా నూతన అధ్యక్షుడిగా బింగి బాలరాజు, ఉపాధ్యక్షులుగా ఆడెపు సత్యనారాయణ, బింగి నగేష్‌ను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన సంఘం కార్యవర్గ సభ్యులకు సహచర సంఘం సభ్యులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రవణ్ కుమార్, కటకం పెద్ద వెంకటేష్, బింగి రమేష్, లోక శ్రీశైలం, కటకం చిన్న వెంకటేష్, బల్ల సుదర్శన్, నల్ల అశోక్, బల్ల మురళి తదితరులు ఉన్నారు.

### నల్గొండ కాదు ఇది ఎర్రగొండ ఈ నెల 30న

# సిపిఐ బహిరంగ సభను జయప్రదం చేయండి

### కె.సాంబశివరావు




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ఉద్యమాలకు పురుడు పోసిన నల్లగొండ గడ్డ పై ఎంతో మంది కమ్యూనిస్టు లీడర్లు ప్రాతినిధ్యం వహించిన ప్రాంతం అని,ఎంతో మంది శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు ఈ నల్లగొండ జిల్లా గడ్డ పై గెలిచి ప్రజా గొంతుకను అసెంబ్లీలో వినిపించారని, అంతటి మహెూన్నతమైన విప్లవ పోరాటం చరిత్రలో నల్లగొండ జిల్లా కేంద్రంలో సిపిఐ శతాబ్ది ఉత్సవా బహిరంగ సభ ఈనెల 30న అత్యంత వైభవంగా జరుగుతుందని ఈసభకు రాష్ట్ర నలుమూలల నుండి భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు మేధావులు పార్టీ సానుభూతిపరులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని వియవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని మగ్దుమ్ భవనంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట రెడ్డి, జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డిలతో కలసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సాంబాశివ రావు మాట్లాడుతూ సిపిఐ శతాబ్ది ఉత్సవాలు సంవత్సరకాలం పాటు జరుగు కార్యక్రమాలకు నాంది పలుకుతుంది అని తెలియజేశారు.అంతిమంగా కమ్యునిజానికి అంతం లేదని పుట్టగొడుల్ల పుట్టుకొచ్చే పార్టీలు అధికారం లేకపోతే కనుమరుగయ్యే పార్టీలు, రోజుకో జెండా మార్చే నాయకులు ఉన్న రోజుల్లో వందేళ్ళ చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ ప్రతి ఒక్కరికీ ఓ దిక్సూచి అని అన్నారు. అధికారం ఉన్న లేకపోయినా సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో పోరాటాలు ఒడిదుడుకులను ఎదుర్కొని కార్మికులకు ఎనిమిది గంటల పనిదినాలు,ఉపాధి హామీ చట్టం,దున్నే వాడిదే భూమి అంటూ ఎన్నో చట్టాల అమలులో కమ్యూనిస్టుల పాత్ర కీలకంఅని వారు పేర్కొన్నారు కార్మిక హక్కుల సాధనకై కార్మికుల కోసం కర్షకుల కోసం పేదవాడి ఆకలి తీర్చడానికి పోరాటాలు నిర్వహించిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని దేశ స్వతంత్రం కోసం తెలంగాణ విముక్తి పోరాటంలో వీలీన పోరాటంలో ఎంతో మంది అమరులయ్యారు వారందరి ఆశయ సాధనలో భాగంగా ఈ శతాబ్ది వేడుకను అత్యంత వైభవంగా ఉత్సాహపూరితంగా జరుపుతూ రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలకు మరింత ఉత్సాహాన్ని నింపుతూ కమ్యూనిస్టులకు పూర్వ వైభవంతో పాటు ఉద్యమ కార్యచరణకు ఈ వేదిక నాంది పలుకుతుందని వారు తెలిపారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశంలో జరిగే ప్రతి సిపిఐ నాయకత్వం వహించింది అని గుర్తు చేశారు. సిపిఐ ఆవిర్భావం నుంచి ఎన్నో కుట్రలు నిర్బంధాలు కేసులు ఎదురుకొని నేటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం గర్వకారణం అన్నారు. దేశంలో ఏ ఒక్క రాజకీయ పార్టీ స్వతంత్రంగా అధికారం చేసే పరిస్థితి లేదన్నారు. దేశవ్యాప్తంగా వివిధ కారణాలతో చీలిపోయిన కమ్యూనిస్టులంతా ఏకమైతే భారతదేశానికి ప్రత్యయంగా కమ్యూనిస్టు పార్టీ నిలిచిపోతుందని అందుకోసం అన్ని పార్టీలు ఐక్యం కావాలని సూచించారు. 30న ఎన్ జి కాలేజీ మైదానంలో జరగబోయే బహిరంగ సభకు ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి సుమారు 20 వేల మంది ఎర్ర చొక్కలు ధరించి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, అభిమానులు తరలివస్తున్నారని తెలిపారు. జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ విముక్తి కోసం సాగు తాగునీరు అందించాలని దశాబ్ద కాలంగా సిపిఐ అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. యురేనియం, ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ కు వ్యతిరేకంగా సిపిఐ చేసిన పోరాట ఫలితాన్ని నాటి ప్రభుత్వాలు వాటిని వెనుకకు తీసుకోవడం జరిగిందన్నారు. భవిష్యత్తు కాలంలో కూడా సిపిఐ పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు నిర్వహించడానికి పునరా అంకితం అవుతామని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో సిపిఐ సినియర్ నాయకులు మల్లేపల్లి ఆదిరెడ్డి, ఉజ్జిని రత్నాకర్ రావు,ఉజ్జిని యాదగిరి రావు,జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాస్,, కార్యదర్శి పల్లె నరసింహ, జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, ఆర్ అంజ చారి, బంటు వెంకటేశ్వర్లు, బల్గూరి నరసింహ,, గురుజా రామచంద్రం,టి వెంకటేశ్వర్లు, నలపరాజు రామలింగం,పట్టణ కార్యదర్శి గాదెపాక రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంజి, మురళి పాల్గొన్నారు.

# ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే వ్యాయామం తప్పనిసరి

### - సిఐ చరమందరాజు



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే వ్యాయామం త ప్పనిసరి అని సిఐ చరమందరాజు అన్నారు. ఆదివారం పట్టణంలో తెలంగాణ రాష్ట్ర తైక్వాండ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోచ్ అంబేద్కర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ చరమందరాజు విద్యార్థులకు తైక్వాండో బెల్టులను అందచేసి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తైక్వాండో విద్యారథిని విద్యార్థులు నేర్చుకోవడం ద్వారా ఆరోగ్యం, స్వీయ రక్షణ, క్రమశిక్షణ చదుఎవు, ఉద్యోగాల్లో స్పోర్ట్స్ రిజర్వేషన్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో తైక్వాండో ఎగ్జామినర్ అనిల్ కుమార్,జిల్లా తైక్వాండతో అసోసియేషన్ ఇంచార్జి సెక్రటరీ కోచ్ అంబేద్కర్ పాల్గొన్నారు.

# వృద్ధులకు అండగా రెడ్ క్రాస్ సొసైటీ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : గ్రామీణ ప్రాంతంలోని పేద వృద్ధులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ అండగా నిలుస్తుందని ఆ సొసైటీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జి.లక్ష్మీనరసింహారెడ్డి అన్నారు. ఆదివారం యాదగిరిగుట్ట మండలం మైలారి గూడెం గ్రామపంచాయతీ ఆవరణలో రెడ్ క్రాస్ సంచార వైద్య వాహనంతో డివిజన్ డైరెక్టర్ రాంరెడ్డి తోడ్పాటుతో వృద్ధుల కోసం ప్రత్యేకంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో వృద్ధులకు వైద్య సేవలు అందుట ఇబ్బందులు పడుతున్నారని, తమ సొసైటీ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇప్పటికి 112 ఉచిత వైద్య శిబిరాలను వృద్ధుల కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా 98 మంది వృద్ధులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి, మందులను అందజేశారు. అవసరమైన వారికి రక్త పరీక్షలతో పాటు గుండె సంబంధిత పరీక్షలు నిర్వహించి వారికి తగు సూచనలు చేయడం జరిగింది. వారికి పండ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ దిద్ది బాలాజీ ,డివిజన్ చైర్మన్ సద్ది వెంకటరెడ్డి, జిల్లా డైరెక్టర్లు ఎస్కే హమీద్, పి శ్రీనివాసరెడ్డి, ఎస్ ఎన్ చారి, జంపాల అంజయ్య, డాక్టర్లు జయశ్రీ, ఎం.గిరిధర్, ప్రతినిధులు ఎస్పీ ఉపేందర్ ఎస్పీ స్పందన లావణ్య తదితరులు పాల్గొన్నారు.

***రెడ్ క్రాస్ గ్రామ కమిటీ***

మైనారిగూడెం గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. మెతుకు భాస్కర్ రెడ్డి చైర్మన్, దయ్యాల మల్లేష్ వైస్ చైర్మన్, గోపాల నరసింహులు కోశాధికారి, కాదూరి శ్రీశైలం, అనంతుల శ్రీనివాస్ రెడ్డి, అనంతుల ప్రభాకర్ రెడ్డి, గోపాల యాదగిరి, నిల కృష్ణ, గోపాల నర్సింహులు బండి రవిలకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు.

# భాష లక్ష్మణ్ గురు స్వామి ఇంట్లో అయ్యప్ప మహా పడిపూజ

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అయ్యప్ప గురు స్వామి మట్ట. యాదయ్య, పూజారి వైద్యుల ప్రవీణ్ శర్మ అన్నారు. ఈరోజు ఆదివారం లక్ష్మణ్ గురు స్వామి కుమారుని పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ నిర్వహించారు. ఉదయము గణపతికి, సుబ్రహ్మణ్య స్వామికి పూజలు, అయ్యప్పకు పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు చేశారు. అయ్యప్ప నామస్మరణతో లక్ష్మణ్ గురుస్వామి గృహము అయ్యప్ప నామస్మరణతో మారి మ్రోగిపోయింది. బాస లక్ష్మణ్ లలిత కుటుంబ సభ్యులు, అయ్యప్ప గురు స్వామి, ఇడుకుల్ల భరత్, దేరంగుల ఆంజనేయులు, అజిలాపురం వెంకట్ రెడ్డి, మహేందర్ స్వామి, మల్లోజు గణేష్, యాస అశోక్, బి.కోటి, చింతపల్లి మండలం భాజపా యూత్ నాయకులు వినీత్, పడకంటి శివ, బండారు రాజేష్, ప్రసాద్, మాజీ సర్పంచ్ కేశగొని రవీందర్ గౌడ్, వివిధ గ్రామాల అయ్యప్ప గురు స్వాములు, అయ్యప్ప స్వాములు, అయ్యప్ప భక్తులు తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర చేనేత ఐక్యవేదిక సంఘంలో

# కోదాడకు సముచిత స్థానం



కోదాడ, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్యవేదిక కోదాడకు సముచిత స్థానం లభించింది. ఆదివారం హైదరాబాదులో జరిగిన ఆ సంఘ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కోదాడ పట్టణానికి చెందిన కొంగరి నరసింహారావు, కోదాడ నియోజకవర్గానికి చెందిన మరి కొందరికి జిల్లా కార్యవర్గంలో జిల్లా ప్రచార కార్యదర్శిగా గొర్రె రాజేష్, కార్యదర్శిగా పిచికల కోటయ్య, చిట్టిప్రోలు కనకయ్య, నక్క చంద్రశేఖర్ లు జిల్లా కార్యవర్గంలో నియామకం అయ్యారు. ఈ సందర్భంగా వీరిని రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి గోపాల్ శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణ అధ్యక్షులు గోలి నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు నక్క చంద్రం, అనబత్తుల వేణు, కోట నాగభూషణం, రెబ్బ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# నేరడుగొమ్ము మండల యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక



నేరడుగొమ్ము, మేజర్‌న్యూస్ : నేరడుగొమ్ము మండలంలోని యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక ఆదివారం నాడు దేవరకొండ పట్టణంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్ లో పి ఏసిఎస్ చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ యాదవ సంఘంలోని అందరు కూడా సమైక్యంగా పార్టీలకతీతంగా కలిసిమెలిసి ఉండాలన్నారు. మన యొక్క యాదవ సంఘ బలం తెలియడానికి అందరూ ఏకం కావాలని తెలిపారు. ఒకరి కోసం అందరూ అందరి కోసం ఒకరు పాటుపడాలని తెలియజేశారు. మనిషి శ్రేయస్సు కన్నా యాదవ సంఘం శ్రేయస్సు ముఖ్యమని అన్నారు. తెగించి కొట్లాడితే అధికారం మనదే అని చెప్పారు. రాష్ట్ర స్థాయి సభ్యులు నూతన కార్యవర్గ కమిటీ సభ్యులను ప్రకటించి వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కార్య వర్గ సభ్యులు జిల్లా కమిటీ సభ్యుడు మెరుగు పెద్దయ్య యాదవ్, నేరడుగొమ్ము మండల యాదవ సంఘం అధ్యక్షులు గడ్డం వెంకటయ్య యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మెరుగు వెంకటయ్య యాదవ్, కార్యదర్శి టేకులపల్లి ధనయ్య యాదవ్, కార్యవర్గ సభ్యులు, యాదవ సంఘం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న

# ఎనిమిది ఆవు దూడలు పట్టివేత

చింతపల్లి, మేజర్‌న్యూస్ : అక్రమంగా అశోక్ లేలాండ్ గూడ్స్ క్యారియర్‌లో హైదరాబాదులోని కబేలాలకు సరఫరా చేస్తున్న ఎనిమిది ఆవు దూడలు, లేగ దూడలు పట్టుకొని పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య తెలిపారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు ధన్యవాదాలు తెలిపిన కుమ్మరులు



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణరాష్ట్రం గ్రామీణ ప్రాంతాల్లోని గ్రామాల్లో తరతరాలుగా గ్రామ దేవతల ఆలయాల్లో పూజలు చేస్తూ, కులవృత్తిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న కుమ్మరులను ఆలయ పూజరులుగా గుర్తించి, దీప ధూప నైవేద్యాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని పెద్దల సభలో తన గొంతును వినిపించిన, బీసీల ఐక్యత బలంగా ఉండాలని ఆకాంక్షిస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, చింతపండు నవీన్ కుమార్‌ని హైదరాబాద్‌లోని వారి కార్యాలయంలో ఆదివారం తుర్కపల్లి మండల కుమ్మర సంఘం నాయకులు కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతూ కుమ్మరులు అన్ని రంగాల్లో కుమ్మరులు అభివృద్ధి చెందాలని, గ్రామ దేవతల ఆలయాల్లో కుమ్మరులకు పూజరులుగా గుర్తింపు వచ్చే విధంగా తన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. రాబోవు రోజుల్లో కుమ్మరులను కూడా చట్టసభల్లోకి వెళ్ళేల కృషి చేస్తానని హామీనిచ్చారు. బీసీలు ఐక్యతను చాటి చెప్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మర సంఘం మండల అధ్యక్షుడు దేవరుప్పుల ఐలయ్య, ఉపాధ్యక్షులు ఇంద్రపాల సత్యనారాయణ, రేణిగుంట భాస్కర్, ఆలేరు నియోజకవర్గ కన్వీనర్ దేవరుప్పుల మల్లేష్, ప్రధాన కార్యదర్శి నాగాయపల్లి శివరాములు, కోశాధికారి జాగిల్లపురం సత్యనారాయణ, నాగాయపల్లి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి కొలనుపాక కొండల్, మీడియా కోఆర్డినేటర్ జీవిలకపల్లి మహేష్,మండల్ యూత్ అధ్యక్షుడు తీగుళ్ల బాలక్రిష్ణ, జాగిల్ల పురంరాములు, నాగాయపల్లి మల్లేష్, వెంకటయ్య, జాగిల్లపురం బాలకృష్ణ, అన్నారం శంకరయ్య, బాబు, ఆలేటి రాజు, తీగుళ్ల వెంకటేష్, మధు, నాగాయపల్లి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి జిల్లా వెలమ సంఘం

# నూతన క్యాలెండర్ ఆవిష్కరణ




రామన్నపేట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా పద్మనాయక వెలమ అసోసియేషన్ వారి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం రామన్నపేటలోని జె.బి.గార్డెన్స్‌లో ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ పనకంటి భాస్కర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి య.యల్.సి. తక్కళ్లపల్లి రవీందర్ రావు, సిర్పూర్ కాగజ్‌నగర్ శాసన సభ్యులు పాల్వాయి హరీష్‌లు హాజరై ప్రసంగించారు. రవీందర్ రావు మాట్లాడుతూ వెలమలు ఎక్కడ ఉన్నా ఇతర కులస్తులను గౌరవించే విధంగా, సహాయపడే విధంగా ఉంటాయని అన్నారు. పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ వెలమలెక్కడున్నా కూడా ధైర్యంగా సాహసోపేతంగా ఉంటారని ఇతరులకు సహాయపడే విధంగా ఎంత ఖర్చైనా చేసి మన దగ్గర డబ్బులు లేకున్నా కూడా ఇతరులకు సహాయపడే విధంగా ఉంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రదాన కార్యదర్శి పొనుగోటి కృష్ణా రావు, నల్లగొండ వెలమ సంఘం అధ్యక్షులు గోన మోహన్ రావు, ఏకాంబరరావు, మాజీ యంపిటిసి మదూరి జ్యోతి, పొనుగోటి లోకేశ్వరరావు, సంధినేని ప్రభాకర్ రావు, పెండ్యాల వెంకటేశ్వరరావు, గోన వెంకటేశ్వరరావు, గోన ప్రభాకర్ రావు, గోన శ్రధర్ రావు, రామలింగరావు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటితో ఆనందంలో రైతులు

## చిక్కుల వెంకటేశం



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి ప్రాంత రైతుల కష్టాలు తీర్చేందుకు కంకణ బద్ధులైన భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు సాగునీటిని అందించేందుకు తీవ్ర కృషి చేస్తూ మల్లన్న సాగర్ నుండి ఉన్న అడ్డంకులను తొలగించి రైతులను ఒప్పించి సాగునీటి కాలువలను పూర్తి చేస్తు తక్షణమే సాగునీటిని అందించేందుకు ఆలేరు ప్రాంతంతో పాటు భువనగిరి నియోజకవర్గం వడపర్తి, హన్మాపురం అనంతరం తాజ్పూర్ భువనగిరి మరోవైపు బస్వాపురం రిజర్వాయర్ నుండి ముత్తిరెడ్డిగూడెం రాయగిరి జమ్మాపురం కూనూరు అదేవిధంగా మరోవైపు బునాది గాని కాల్వ మరియు పిల్లాయిపల్లి కాలువ ధర్మారెడ్డిపల్లి కాలువలకు 400కు పైగా కోట్ల రూపాయలను మంజూరు చేయించి కాలువలను పూర్తి చేయించే కార్యక్రమంలో నిమగ్నమైనందుకు భువనగిరి నియోజకవర్గ ప్రాంతం మొత్తము రైతులకు సాగునీరు అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చెయ్యాలని రైతుల కష్టాలు తీర్చాలని దృఢ సంకల్పంతో తీవ్రంగా రైతుల కోసం పనిచేస్తున్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపడం జరిగింది. సాగునీటి సమస్య తీర్చి రైతుల కళ్ళలో ఆనందం చూడాలని వేలాది ఎకరాలకు సాగునీటిని అందించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, రైతుల పట్ల చిత్తశుద్ధితో పనిచేయడం చాలా ఆనందంగా. ఉందని భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

# దత్తాత్రేయ స్వామి మొదటి వార్షికోత్సవం

## ముఖ్యఅతిథిగా బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి



హాలియా, మేజర్‌న్యూస్ : పంగవానికుంట తండా దత్తాత్రేయ స్వామి మొదటి వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అనుముల మండలం, పంగవానికుంట తండా గ్రామస్తుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి తదనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, తాజా మాజీ నెల్లికల్ సర్పంచ్ పమ్మి జనార్ధన్ రెడ్డి, మాజీ సొసైటీ కోపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి మెగావత్ నెహ్రూ నాయక్, మెగావత్ కృష్ణారావు,భజ్యా నాయక్, మోతిలాల్ నాయక్, సుక్యా నాయక్, రవి నాయక్, బాబునాయక్, రాందాస్, రత్న నాయక్, బిచ్యా నాయక్,అంజి నాయక్, రంగా నాయక్, ముని నాయక్, సక్రు నాయక్, మురళి, బ్రహ్మం, గజ్జల నాగార్జున రెడ్డి, ఇస్రం లింగస్వామి, పోలోజు రమేష్ చారి, కున్‌రెడ్డి సంతోష్ రెడ్డి, పాశం శ్రీనివాస రెడ్డి పంగవానికుంట తండా మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 15% కేటాయించాలి

## ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా కేంద్రంలో లక్ష్మీ గార్డెన్లో జరుగుతున్న టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆరవ విద్య వైజ్ఞానిక మహాసభలో రెండో రోజు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గౌరవ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ యుటిఎఫ్ తొలి రోజు మహాసభల్లో సదస్సుల్లో పాల్గొన్న వక్తలు ప్రభుత్వ విద్యా రంగం పటిష్టం కావాలని ఆకాంక్షించారు. మహాసభల్లో ప్రభుత్వ విద్యా పటిష్టత పైనే ప్రధానంగా చర్చ జరుగుతుంది. విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో 15 శాతం కేటాయించాలని, కేంద్ర బడ్జెట్‌లో 5- 6 శాతం నిధులు కేటాయించాలి అని ప్రాథమిక విద్యకు ఇచ్చే అరకొర నిధులు సరిపోవడం లేదు. విద్య పటిష్టతకు సంవృద్ధిగా నిధులు కీటాయించాలి అన్నారు. మహాసభలలో మధ్యాహ్న భోజనంలోనూ క్వాలిటీ పెంచాలి, మెనూ చార్జీలు పెంచాలని తీర్మానం చేసారు. బడికి సమాజాన్ని అనుసంధానం చేయాలని చర్చిస్తున్నారు. అందరి సహకారంతో ప్రభుత్వ, పాఠశాల విద్య పటిష్టం జరగాలి. జంగయ్య, యూటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు. మాట్లాడుతూ రాష్ట్ర మహాసభల్లో ప్రభుత్వ విద్యా సంస్థల బలోపేతంపై ప్రధానంగా చర్చలు జరుగుతున్నాయి. పాఠశాలల్లో ప్రభుత్వ పర్యవేక్షణ పెరగాలి. అన్ని రకాల పాఠశాలల్లో ఉన్న ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేయాలి. అన్ని రకాల విద్యాసంస్థల్లో తాత్కాలిక భోధకులు ఉన్నారు. వీరి స్థానంలో రెగ్యులర్ పోస్టులు భర్తీ చేయాలి. ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠ్యంశాలనూ మరింత క్రియాశీలకంగా రూపొందించాలి అన్నారు. చావా రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ విద్యా హక్కు చట్టంను పూర్తి స్థాయిలో అమలు చేసేలా నిధులు కేటాయించాలి. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నో డిటెన్షన్ పాలసీ రద్దు సరికాదని, డ్రాప్ ఔట్స్ తగ్గించేందుకే నో డెటెన్షన్ విధానం తీసుకొచ్చారు. గతంలో నో డెటెన్షన్ రద్దు అంశం తెరపైకి వస్తే కెసిఆర్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఇపుడు రేవంత్ రెడ్డి కూడా నో డెటెన్షన్ రద్దును వ్యతిరేకించాలి. ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని 8 లక్షలకు, సేవింగ్స్ మినహాయింపును 5 లక్షలకు పెంచాలి. కేంద్ర ప్రభుత్వం వస్తు సేవలపై జీఎస్టీ పెంచుతూ పోతుంది కానీ ఉద్యోగుల ఆదాయపు పన్ను మినహాంపు మాత్రం పెంచడం లేదు. పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల డిఏలు, పెండింగ్ బిల్స్ చెల్లించాలి. సీపీఎస్ విధానం రద్దు చేయాలి. దీనిపై కాంగ్రెస్ ఎన్నికల్లో హామీ ఇచ్చింది. ఏడాది అయినా దీనిపై చర్యలు లేవు. తక్షణమే సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్దరించాలి. విద్యా రంగ సమస్యలపై, ప్రభుత్వ విధానాలపై పోరాటాలు రూపొందిస్తాం అని తెలిపారు. మహాసభల స్ఫూర్తితో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి గెలిపించుకునేందుకు కృషి చేస్తాం. విద్యా అంశం రాష్ట్ర జాబితాలో ఉండాలన్నదే మా డిమాండ్ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుపై ప్రజలు డిమాండ్ చేస్తున్నట్లుగానే మాకు కూడా పెండింగ్‌లో ఉన్న డిఏ లు, ఇతర పెండింగ్ సమస్యలపై ఉద్యోగస్తుల డిమాండ్స్ కూడా ఉన్నాయి. మా ఉపాధ్యాయ సమస్యలనూ క్లియర్ చేయాలి అని కాంట్రాక్టు ఉద్యోగులకు టైం స్కేల్ వేతనాలు ఇవ్వాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సిహెచ్. రాములు, రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్, రెడ్డి కోశాధికారి లక్ష్మారెడ్డి టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బక్క శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# 2025 కాలమని ఆవిష్కరణ



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆద్వర్యంలో కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో సంఘ వ్యాపార లావదేవులు సంఘ వరి ధ్యానం కోనుగోలు వివరాలు సంఘ కార్యదర్శి చదివి వినిపించగా ఆమోదించారు. అనంతరం సంఘ గోదాముల పైన సంఘ నిధులచే రైతు సమావేశం మందిరం సంఘ ఆఫీస్ కార్యాలయం నిర్మించాలని కార్యవర్గ సమావేశాల సభ్యులు తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి 137023 క్వింటాళ్ల ధాన్యం 1486 మంది రైతుల నుండి కొనుగోలు చేశారని తెలిపారు. అనంతరం 2025 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సంఘ ఉపాధ్యక్షులు చెన్నగోని అంజయ్య గౌడ్, డైరెక్టర్లు గుండెబోయిన రూప మల్లయ్య, దుర్క కృష్ణ, పబ్బతి వెంకటేశం, దోడ్డి శ్రీశైలం, దౌడీ బాలరాజు, బాతరాజు, సాయిలు, దుబ్బాక శశిధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర యువజన

# కాంగ్రెస్ అధ్యక్షుని కలిసిన పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన శుభ సందర్భంగా జక్కడి శివ చరణ్ రెడ్డిని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్య దర్శి పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్ వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి యువజన కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకుపోయే విధంగా కృషి చేయాలని తెలిపారు.

# సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



మునుగోడు.మేజర్ న్యూస్.ః మునుగోడు పరిధిలో గల రత్తిపల్లి గ్రామానికి చెందిన బోడ్డుపల్లి వెంకటయ్యకు మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరు అయిన రూ. 16000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆదివారం రత్తిపల్లి గ్రామం మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట్ల శ్రీనివాస్ రెడ్డి, మిల్క్ సెసైటి చైర్మన్ బోమ్మగోని స్వామి, తంగెళ్ళ అంజి రెడ్డి, బైకని స్వామి, చంద్ర రెడ్డి, పున్నం వెంకటయ్య, చంద్రమౌళి, పాల్గొన్నారు.

# అవసరం లేని వైద్యంతో ఆరోగ్యాలు పాడు చేసుకుంటున్నారు



## - డాక్టర్ పీసీ గుప్తా, వాస్కులర్ సొసైటీ వరల్డ్ ప్రెసిడెంట్

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: వ్యాధుల పట్ల సరైన అవగాహన లేని చాలామంది యూట్యూబ్ లో వీడియోలు చూసి తమకు లేని వ్యాధిని ఉందని నిర్ధారించుకొని అక్కరలేని వైద్యాలు చేయించుకొని ఆరోగ్యాలు పాడు చేసుకుంటున్నారని వాస్కులర్ సొసైటీ వరల్డ్ ప్రెసిడెంట్ డాక్టర్ పి.సి గుప్తా అన్నారు. ఆదివారం జపాన్ ఇకిగాయ్ సిద్ధాంతాలతో ఏర్పాటుచేసిన డయాబెటిక్ ఫుట్, వాస్కులర్ క్లినిక్ ను ఆయన అసోసియేషన్ ఆఫ్ ప్లాస్టిక్ సర్జన్ ఆఫ్ ఇండియా జాతీయ మాజీ అధ్యక్షుడు డాక్టర్ నితిన్ మోకల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పిసి గుప్తా మాట్లాడుతూ సోషల్ మీడియాలో వస్తున్న అనేక వీడియోలు చూస్తూ చాలామంది మోసపోతున్నారని వాస్తవాలు ధ్రువీకరించుకాకుండా అక్కరలేని వైద్యాలకు వెళ్తున్నారని ఇది మంచి పరిణామం కాదని అన్నారు. డాక్టర్ నితిన్ మోకల్ మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశం డయాబెటిక్ హబ్ గా మారుతుండడం ఆందోళనకరంగా ఉందని, రోజురోజుకు అన్ని వయసుల్లో డయాబెటిక్ వ్యాధిగ్రస్తులు పెరుగుతున్నారని ఇది ఆందోళన కలిగించే అంశం అని అన్నారు. ఆహారపు అలవాట్లను మార్చుకోవడంతోపాటు శారీరక వ్యాయామాలు చేయడం వల్ల డయాబెటిక్ నుంచి కాపాడుకోవచ్చునని అన్నారు. ఇకిగాయ్ వైద్యులు విశ్వనాథ్ ఆత్రేయపురపు, మణి కాంత్ కారుమూరి మాట్లాడుతూ జపాన్ లో ఎక్కువగా విశ్వసించే ఇకిగాయ్ సిద్ధాంతాలతో తమ వైద్య చికిత్సలు ఉంటాయని అన్నారు.

# డాక్టర్ మోతుకూరు రాంచందర్‌కు, ఏపిజె అబ్దుల్ కాలం హ్యుమానిటేరియన్ ఎక్సలెన్స్ అవార్డు

హైదరాబాద్ /మేజర్ న్యూస్ : ప్రముఖ సైకాలజిస్ట్, డా.మోతుకూరు రాం చందర్‌కి ప్రతిష్టాత్మకమైన డా. ఎ.పి.జె. అబ్దుల్ కలాం హ్యుమానిటేరియన్ ఎక్సలెన్స్ అవార్డు-2024 ఆదివారం, హైటెక్స్ హైదరాబాద్ లో జరిగిన డా.ఏ.పి.జె.అబ్దుల్ కలాం అవా ర్డ్ ల కార్యక్రమంలో, యాక్ట్ నవ్ ' సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్య క్రమం లోసేవా రంగంగంలో ఉన్న ప్రముఖ డాక్టర్స్ లను గుర్తించిన సంస్థ అధికారులు డా. మోతు కూరుకు, డా.ఏ.పి.జె.అబ్దుల్ కలాం బెస్ట్ డాక్టర్స్ అవార్డ్స్ ని అందచేయడం జరిగింది. ఈ కార్య క్రమం లో సమాజం లో మానసిక ఆరోగ్యం పెంపుదలకు గత కొన్ని సంవత్సరాలు గా, విశేష కృషి చేస్తున్న డా.మోతుకూరి రాంచందర్ కు డా. ఎ.పి.జె. అబ్దుల్ కలాం హుమానిటేరియన్ ఎక్సెలెన్స్ అవార్డ్ -2024" తో సన్మానించనైనది. ఈ సందర్భంగా డా.మోతుకూరి రాంచందర్ మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మక అవార్డు కౌన్సెలింగ్ సైకాలజిస్ట్, తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా మనస్తత్వ శాస్త్రం, మానవతా సేవా రంగంలో చేస్తున్న విశేష కృషికి, తన అంకితభావానికి, నిబద్ధతకు నిదర్శన మన్నారు. సమాజం లోని మానసిక రుగ్మతల నిర్మూలనకు అనేక అవగాహనా కార్యక్ర మాలను నిర్వహించడం, ఉచిత కౌ న్సి లింగ్ అందచేయడం జరిగిన దన్నారు. నాలో మరింత బాధ్యతను పెంచిందని, నిరంతరం సైకాలజి రంగ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. కొత్తగ ఎదుగుతున్న సైకాలజిస్ట్ లకు సరైన మార్గ దర్శనం చేస్తానని అన్నారు. నా పనికి వారి గుర్తింపు నా వృత్తిలో శ్రేష్ఠత కోసం నిరంతరం కృషి చేయడానికి ఈ అవార్డ్ అద్భుతమైన ప్రేరణ అని అన్నారు.ఈ అవార్డ్ అందచేసిన ' యాక్ట్ నవ్' సంస్థ అధ్యక్షులు డా.కె.యస్.మూర్తి కి, డా.హరిణికి కృతజ్ఞతలు తెలిపారు.




# బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్న సంగెం రమేష్ కుమార్

▶▶ ఉత్తమ మ్యాథ్స్ ఉపాధ్యాయుడు ( 2024 ) గా అవార్డ్

▶▶ శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు, ఉపాధ్యాయులు, అభిమానులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః విద్యా రంగంలో 25 సంవత్సరాలకుపైగా ఉపాధ్యాయ వృత్తిలో అనుభవం కల్గిన సంగెం రమేష కుమార్ దశాబ్దానికి పైగా విదేశాలలో పని చేసి, గ్లోబల్ విద్యా వ్యవస్థలపై విస్తృతమైన దృష్టిని సాధించి విద్యార్థులకు ఉత్తమమైన సేవలు అందించడంతో పాటు విద్యార్థులను పోటీ పరీక్షలకు, ఇతర ఉన్నత విద్యాభ్యాసానికి అర్హత సాధించే విధంగా ఉచిత తరగతులు నిర్వహించి సమాజానికి తన వంతు సేవలు అందించినందుకు ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు అందుకున్నారు. ఉత్తమ మ్యాథ్స్ టీచర్ 2024కు గాను ఎంపికయ్యారు. ఈ మేరకు ఇంటర్నేషనల్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2024 కార్యక్రమం సందర్భంగా నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్కిల్స్ ట్రైనింగ్ వారు రమేష్‌కుమార్ సేవలను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డును అందజేశారు. రమేష్‌కుమార్ తన తండ్రి ఎస్. యాదగిరి శర్మ ద్వారా విలువలతోకూడిన నడవడికను పొంది నల్లగొండ జిల్లా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాకుడిగా పని చేసి తండ్రి ప్రేరణగా గ్రీమీణ పాఠశాలలో చదువు ప్రారంభించి తక్కువ వనరులతో కూడిన సవాళ్లను ధైర్యంగా ఎదర్కొని విద్యాభ్యాసంలో పట్టబద్రతను సాధించారు. విద్యా రంగంలో 25 సంవత్సరాల అనుభవం కల్గిన ఆయన దేశాబ్దానికి పైగా విదేశాలలో పని చేసి గ్లోబల్ విద్యా వ్యవస్థలపూ విస్తృతమైన దృష్టి సారించారు. అంతర్జాతీయ అనుభవం ఆయన బోధనా పద్దతులకు కొత్త వైవిద్యం జోడించి ప్రపంచ వ్యాప్తంగా విద్యార్థులను ప్రేరేపించే విధానాలను అందించారు. ప్రస్తుతానికి కుమార్ విదేశాల్లో జెఈఈ గణిత శాస్త్ర ఉపాధ్యాయుడుగా పని చేస్తు విద్యార్థులను విద్యా శిఖరాలకు దారి తీయిస్తున్నారు. 2007 నుంచి 2013 వరకు హైదరాబాద్ వనస్థలిపురంలోని ఒక ప్రైవేట్ పాఠశాలలో ప్రిన్సిపాల్, కరస్పాండెంట్‌గా పని చేసిన సమంయలో ఆయన ట్రైన్ ద ట్రైనర్ కార్యక్రమంలో భాగంగా అనేక స్ఫూర్తి దాయక శిక్షణ శిబిరాలను నిర్వహించారు. ఆ కాలంలో పేద విద్యార్థుల కోసం ఉచిత తరగుతులను నిర్వహించడం ద్వారా సమాజానికి సేవ చేయడం విద్య అందరికి అందుబాటులో ఉండాలని నిరూపించారు. డాక్టర్ చుక్క రామయ్య మార్గ దర్శకత్వం కింత కుమార్ క్వికర్ మ్యాథ్స్ అనే పుస్తకాన్ని రచించి అనేక మంది విధ్యార్లుకు పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచే శక్తిని అందించారు. వారి విద్యా పరమైన సమర్పణ, ఆవిష్కరణ పద్దతులు, విద్యా రంగానికి చేసిన నిరంతర కృషి కారణంగా ఆయన బెస్ట్ టీచర్ అవార్డ్ అందుకున్నారు. ఈ పురస్కారం విద్యార్థులు, ఉపాధ్యాయులపై ఆయన చూపించిన మార్గదర్శక ప్రభావాన్ని పునరుద్ఘాటిస్తుంది. నిరంతరం విద్యార్థుల ఉన్నతి కోసం ఉపాధ్యాయుడుగా సేవలు అందించడంతో పాటు బోధనా పద్దతులకు కొత్త వైవిద్యం జోడించి ఇవ్వడం విద్యార్థులు ఉన్నతులుగా, ఉత్తమ పౌరులుగా ఎదగాలన్న సంకల్పంతో మెళుకువలతో కూడిన, పోటీ పరీక్షలలో తమ సత్తా చాటే విధంగా మారుతున్న విద్యా విధానానికి అనుగుణంగా పుస్తకాలు రచించి అందించడం ద్వారా తన సేవలను గుర్తించి ఉత్తమ టీచర్‌గా అవార్డ్ అందజేయడం సంతోషదాయకమని రాబోయే రోజుల్లో మరింత స్ఫూర్తితో విద్యార్థుల ఉన్నతికి కృషి చేస్తానని ఈ సందర్భంగా సంగెం రమేష్‌కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## తెలంగాణ పోలీస్‌ద్వారా ట్రాఫిక్ నకిలీ ఆన్‌లైన్ ఈ -చాలన్ డిస్కౌంట్‌ను నమ్మవద్దు- నగర ట్రాఫిక్ అదనపు కమిషనర్ పి.విశ్వ ప్రసాద్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఅన్ని రకాల వాహనాలమీద పెండింగ్ చాలన్లు ఉన్న వాహనాలపై తెలంగాణ పోలీస్ శాఖ ప్రత్యేక డిస్కౌంట్‌ను ప్రకటించిందంటూ నకిలీ ఆన్‌లైన్‌లో తగిన ప్రకటన వెబ్‌సైట్లలో చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో నగర ట్రాఫిక్ అదనపు కమీషనర్ పి.విశ్వ ప్రసాద్ తీవ్రంగా స్పందించి, ఈ వార్తను ఖండించారు. ఈ సందర్భంగా ఆయన ట్రాఫిక్ తరపున జారీ చేసిన ఓ ప్రకటనలో నకిలీ ఆన్‌లైన్ ట్రాఫిక్ ఈ చాలన్ డిస్కౌంట్‌పై స్పందించి, అదంతా బోగస్‌అని,ఇలాంటి వాటిని ఏమాత్రం వాహనదారులు నమ్మవద్దని ఆయన తేల్చిచెప్పారు. నగరానికి చెందిన అన్ని రకాల వాహనారులు తమ వాహనాలమీదనున్న పెండింగ్ ఈ -చాలన్లమీద ఏమాత్ర డిస్కౌంట్‌ను తెలంగాణ పోలీస్ శాఖ ప్రకటించలేదని, ఈవిషయాన్ని వాహనాదారులు నకిలీ ఆన్‌లైన్ ప్రకటను ఏమాత్రం నమ్మవద్దని,ఒకవేళ ఆలాంటి ప్రకటనను జారీ చేసే ఉద్దేశ్యమే ఉంటే, నేరుగా తెలంగాణ పోలీస్ శాఖ ప్రత్యేకంగా నోటిఫికేషన్ అధికారికంగా జారీ చేస్తోందని నగర అదనపు కమీషనర్ పి.విశ్వప్రసాద్ తెలిపారు.

# కాలనీ అభివృద్ధికి నిధులు కేటాయిస్తా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా,మేజర్ న్యూస్..కాలనీ అభివృఎద్ది పనులకు అవసరమైన నిధులను కేటాయిస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కోన్నారు. అదివారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని శివసాయినగర్,ఇందిరమ్మ కాలనీల అసోసియేషన్ అధ్యర్యంలో రూపోందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను మాజీ కార్పోరేటర్ సింగిరెడ్డి దన్ పాల్ రెడ్డి,కాలనీ అధ్యక్షులు ఎంపల్లి పద్మారెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు తగిన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నేమూరి మహేష్ గౌడ్,కాలనీ ప్రతినిధులు కొండగళ్ల అశోక్,బివి నర్సింహరెడ్డి,రామబ్రహ్మం,బర్ల రాంచందరెడ్డి,కాసుల సురేష్,బాణాల రామకృఎష్ణారెడ్డి పాల్గోన్నారు.

# హనుమాన్ పూజలో పాల్గొన్న కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని వీరన్న గుట్ట రామాలయంలో ఆదివారం నిర్వహించిన హనుమాన్ అభిషేక, గణపతి పూజ, హోమం కార్యక్రమం హనుమాన్ దీక్ష స్వాములు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎంత పవిత్రంగా హనుమాన్ దీక్ష పాటిస్తూ వీరన్న గుట్ట ప్రాంతంలో ఉన్న ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని హోమం కార్యక్రమం నిర్వహించిన వారందరికీ హృఎదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్షలో ఉన్న స్వాములు, కాలనీ సంక్షేమ సభ్యులు, మహిళలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వనాథ దేవాలయానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి రూ 2 లక్షల విరాళం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి పట్టణ పరిధిలోని వినాయక్ నగర్ లో గల శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వనాధ దేవాలయా న్ని ఆదివారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ ముఖద్వారం ఏర్పాటుకు తన వంతుగా రూ 2 లక్షల రూపాయల విరాళాన్ని దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించి, దేవాలయానికి విరాళం అందచేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్.జగదీష్ గౌడ్, బీఆర్ ఎస్ నాయకులు రావుల అంజయ్య,గంగాధరి రాజు, తుపాకుల జనార్దన్ పాల్గొన్నారు

# 2న ఎర్రోళ్ళ సురేష్ సంతాప సభ : గాయని సాయిపావని



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః

ప్రముఖ గాయని సాయిపావని భర్త ఎర్రోళ్ళ సురేష్ సంతాప సభ 'జనవరి2' న ముషీరాబాద్ నియోజకవర్గపరిధిలోని గాంధీనగర్‌లోని జనతా ఫ్రెండ్స్ అసోసియేషన్ బీఆర్‌టీ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్నట్లు గాయని సాయిపావని ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.లోకా యుక్తలో ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ ఇటీవల అనారోగ్య కారణంగా చికిత్సపొందుతూ ఎర్రోళ్ళ సురేష్ మృతి చెందాడు. సాంస్కృతిక విలేకరులు ఎర్రోళ్ళ సురేష్ మృతికి ఓ ప్రకటనలో సంతాపం తెలిపారు.

# డాక్టరేట్ సేవారత్నం అవార్డు అందుకున్న శకుంతలరెడ్డి



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : మండలంలోని కొండాయిగూడెం గ్రామానికి చెందిన కేతిరెడ్డి లచ్చిరెడ్డి ఫౌండేషన్ నిర్వాహకులు కేతిరెడ్డి శకుంతలరెడ్డికి డాక్టరేట్ సేవారత్న అవార్డును మనం ఫౌండేషన్ సంస్థ 2024 సంవత్సరపు వేడుకల్లో ఈ అవార్డును అందచేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు, విద్యార్థులకు చేసిన పలు సేవలందించినందుకు గాను ఈ అవార్డును మనం ఫౌండేషన్ సంస్థ పలు సేవా కార్యక్రమాలు గుర్తించి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చక్రవర్తి ,పలువురు పెద్దలు డాక్టరేట్ సేవారత్న అవార్డును అందించారని ఆమె సంతోషం వ్యక్తం చేశారు.

# అమిత్‌షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి



దామరచర్ల, మేజర్‌న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని సిపిఎం,సిపిఐ నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను నిర సిస్తూ నల్లబ్యాడ్జీలు ధరించి నల్లజెండాలతో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో హిందూ రాజ్యాంగం మార్చేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని వాటిని తిప్పికొట్టేందుకు అన్నివర్గాల ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. లౌకకతత్వం, సమానత్వం రాజ్యాంగంతోనే సాధ్యమవుత ుందన్నారు. సిపిఎం మండల కార్యదర్శి వినోద్‌నాయక్, సిపిఐ మండల కార్యదర్శి లింగనాయక్,పాషానాయక్, దయానంద్, ఖాజా,మొహిద్దీన్, శాంతి,సుభాని,విజయ్, చంద్రకళ,పిచ్చయ్య,హనుమంతు పాల్గొన్నారు.

# దుడుకు లక్ష్మీనారాయణకు ఘన సన్మానం

నల్గొండ అర్బన్, మేజర్‌న్యూస్ : సికింద్రాబాద్‌లోని హరిహర కళా మందిర్‌లో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన వల్లకాటి రాజ్ కుమార్‌కు నల్లగొండ జిల్లా నుండి బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు నల్లగొండ మున్సిపల్ మాజీ ఫ్లో లీడర్ మిర్యాల యాదగిరి నల్గొండ జిల్లా అధ్యక్షులు రావిరాల నరసయ్య ఎస్‌పిటి మార్కెట్ అధ్యక్షులు మిరియాల సోమయ్య, పోప ట్రస్ట్ మెంబర్ పున్న రవీందర్ పద్మశాలి యాదగిరిగుట్ట అన్నదాన సత్ర డైరెక్టర్ కుకుడాల ఏడుకొండలు నేరడ పద్మశాలి గ్రామ శాఖ అధ్యక్షులు గంజి కృష్ణయ్య చిట్టపోలు యాదగిరి నకరికల్ పద్మశాలి సంఘం నాయకులు కలిసి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణకు ఘన సన్మానం చేశారు.



# హిందీ తాత్కాలిక ఉపాధ్యాయిని పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలి

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న హిందీ తాత్కాలిక ఉపాధ్యాయిని పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి చత్రునాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.హిందీ సబ్జెక్టులో డిగ్రీ, బీఈడి పూర్తి చేసి ఆసక్తి గలవారు ఈనెల 31 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఎంపికైన వారికి నెలకు రూ.18 వేల వేతనం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

# నేషనల్ హైవే పైన అండర్ పాస్ నిర్మాణం కోసం నిర్వహిస్తున్న నిరసన దీక్షలను జయప్రదం చేయండి

## సిపిఎం పిలుపు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : భువనగిరి ప్రభుత్వ ఐటిఐ దగ్గర రామకృష్ణాపురం, పెంచికల్ పహాడ్‌తో పాటు వివిధ గ్రామాలకు నేషనల్ హైవే దాటి వెళ్లడానికి ప్రభుత్వం వెంటనే అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని నేడు, రేపు ప్రభుత్వ ఐటిఐ దగ్గర సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన దీక్షలో ఆయా గ్రామాలకు సంబంధించిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కమిటీ సభ్యులు సిలువేరి ఎల్లయ్య పిలుపునిచ్చినారు. ఆదివారం సిపిఎం ఆధ్వర్యంలో రేపు ఎల్లుండి జరిగే నిరసన దీక్షలను జయప్రదం చేయాలని రామకృష్ణాపురంలో కరపత్రాన్ని ప్రజలతో కలిసి ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2010 నుండి ఎప్పటి వరకు అండర్ పాస్ రోడ్డు దాటడానికి నిర్మాణం చేయకపోవడంతో పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయి వందలాది మంది వికలాంగులుగా మారారని ఆవేదన వెలిబుచ్చారు. మూడు మండలాలు 50 గ్రామాలకు పైగా వేలాదిమంది రోజు వివిధ పనుల రీత్యా విద్య వైద్యం ఉపాధి కోసం రోజు బోనగిరికి ఇతర ప్రాంతాలకు వచ్చిపోతున్న పరిస్థితులలో రోడ్డు దాటడం వల్ల ప్రమాదాల గురై ప్రాణాలు కోల్పోతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వము ప్రజల ప్రాణాలు కాపాడడానికి అండర్ పాస్ నిర్మాణము చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతం నుండి ఎన్నికైన పార్లమెంటు సభ్యులు దీనికి పూర్తి బాధ్యత తీసుకోవాలని రేపు ఎల్లుండి జరిగే నిరసన దీక్షలో రాజకీయాల కతీతంగా అన్ని వర్గాలు పాల్గొని జయప్రదం చేయాలని అంజయ్య ఎల్లయ్య కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు బండ వెంకటేష్, వారాల సంతోష్ రెడ్డి, సుబ్బురు రవి, సుబ్బురు బీరప్ప, కొంతం బాలకృష్ణారెడ్డి, సిలువేరు బిక్షపతి, గోనె నరసింహ, భువనగిరి ఆంజనేయులు, చింతల శ్రీను, చింతల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృాఎస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా వుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే పుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృాఎత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ్' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృాఎద్ధి కోసం కృాఎషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం. సరైన గైడెన్స్ ఇస్తే... మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృాఎష్టిలో టీచర్ అంటే పుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు. దేశంలో సమసమాజం రావాలన్నా, కులర హిత సమాజం ఏర్పడాలన్నా, స్త్రీ-పురుషుల మధ్య అంతరాలు తొలగించాలన్నా కులాంతర వివాహాలు చేసుకునే వారికి కొన్ని అవకాశాలు కల్పించాలి. వీరికి రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం కావాలి.

సూర్య

30-12-2024 సోమవారం

## మహార్యాలీ



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మిక సంఘం స్థాపించి 30 వసంతాలు పూర్తిచేసుకుని 31 వసంతాలకు అడుగెడుతున్న శుభ సందర్భంగా మహా ర్యాలీని ఆదివారం నిర్వహించారు. ఈ ర్యాలీలో మున్సిపాలిటీ పరిధిలోని చౌటుప్పల్ తంగడపల్లి లక్కారం పరిధిలోని వందలాది మంది కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గతంలో సంఘంలో బాధ్యతలు నిర్వహించి మృతి చెందిన పెద్దలను స్మరించుకున్నారు. సంఘంలో సేవను అందించిన బాధ్యుల సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు గుణముని రాములు ప్రధాన కార్యదర్శి కలకుంట్ల శివకుమార్ లక్కారం కమిటీ అధ్యక్షులు లందగిరి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి లందగిరి యాదయ్య, తంగడపల్లి కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జువ్వి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## వెంచర్ బ్రోచర్ ఆవిష్కరణ




చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మండలం తుప్రాన్‌పేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వెంచర్(ప్లాట్లు) బ్రోచర్‌ను సినీ నటులు జోగినాయుడు, సూర్య వాకిరెడ్డిలు ఆదివారం ఆవిష్కరించారు. తుప్రాన్ పేట గ్రామ పరిధిలో సుమారు 107 ఎకరాలలో అత్యాధునిక సౌకర్యాలతో వెంచర్ను ఏర్పాటు చేసినట్లు విజయం జేబీ ఇన్ఫ్రా గ్రూప్స్ ఎండి విజయ రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా పట్టణ ప్రాంతం లాగే సౌకర్యం కల్పించడం జరుగుతుందని అన్నారు. సరసమైన ధరలకు ఫ్లాట్లు విక్రయించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ వెంచర్ను సినీ హీరో జగపతిబాబు అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు.

## స్వామివారిని దర్శించుకున్న వరంగల్ మేయర్



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న వరంగల్ మేయర్ గుండు సుధారాణి వీరు ఆలయంలో ప్రత్యేక పూజల్లో, వేద మండపంలో వేద పండితులు ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేసినారు.

# స్వర్ణగిరీషుడి తిరువీధి ఉత్సవం




భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాత సేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్ధమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు అనంత నామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శ్రీ గోదాదేవి అమ్మవారికి పసుపు, సుగంధ ద్రవ్యాలతో పంచ కలశ పంచామృతాభిషేక సేవను నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో అర్చక స్వాములు మేళతాళ మృదంగ ధ్వనుల మధ్య శ్రీ గోదాదేవి అమ్మవారికి సారె సమర్పించడం జరిగింది. ఉదయం 10:30లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సువర్ణభరిత వజ్రాభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 4000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళ హారతులు సమర్పించారు. నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.

# ప్రభుత్వ భూమి నుండి అక్రమంగా మట్టి తరలింపు

### అడ్డుకున్న పలువురు గ్రామస్తులు

### వాహనాలు వదిలి పారిపోయిన డ్రైవర్లు





కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మండలం లోని కూచిపూడి రెవెన్యూ గ్రామ పరిధిలో ప్రభుత్వానికి చెందిన భూమిలోనే ఉన్న గుట్టల నుండి పెద్ద ఎత్తున జెసిబిలతో టిప్పర్ల ద్వారా మట్టి తరలిస్తుండగా ఆదివారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శెట్టి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో పలువురు రైతులు గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా మట్టి తరలింపు భారీ ఎత్తున తరలిస్తున్న విషయాన్ని రెవెన్యూ అధికారులకు పోలీసులకు తెలియజేసిన స్పందించడం లేదని, అందుకే పలువురు గ్రామస్తులు పలు రైతులతో కలిసి అడ్డుకున్నట్లు తెలిపారు. అడ్డుకొని వాహనాలను ఆపేసిన విషయాన్ని రెవెన్యూ అధికారులకు పోలీసులకు తెలిపిన నిర్లక్ష్యంగా నాలుగు గంటల తర్వాత వచ్చారని ఆరోపించారు. వాహనాలను వదిలేసి పారిపోయారని తెలిపారు. రైతుల గ్రామస్తుల ఆందోళనతో ఆలస్యంగా వచ్చిన అధికారులు విచారణ చేస్తామని వెళ్లారని తెలిపారు. రహదారుల నిర్మాణం కోసం మట్టిని తరలిస్తున్నామని చెప్తున్న అధికార పార్టీ నాయకులు వెంచర్లకు మట్టిని అమ్ముకుంటున్నారని ఆరోపించారు. గత నాలుగు రోజులుగా అక్రమంగా మట్టి తరలిస్తున్నారని సంబంధిత ఆర్డిఓ ఎమ్మార్వో పోలీస్ వారికి ఫిర్యాదు చేసిన చర్యలు మాత్రం నామ మాత్రంగానే చేస్తున్నారని కూచిపూడి మాజీ సర్పంచ్ శెట్టి సురేష్ నాయుడు ఆరోపణ. రైతులందరూ లారీలను ప్రొక్లేయిన్‌ని అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొన్నది. వెంటనే లారీ డ్రైవర్లు, ప్రొక్లేయిన్ డ్రైవర్ వాటిని అక్కడే వదిలి పరారీ అయ్యారు. అక్కడ ఉన్న రైతులు లారీలను జెసిపిని ఆఫ్ చేసి రెవిన్యూ అధికారులకు ఫోన్ చేయగా అధికారులు ఏంది మాకు ఈ టార్చర్ అని సమాధానం. నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహారిస్తున్న అధికారులు నిర్లక్ష్యంగా సమాధానం. పిర్యాదు చేసిన 4గంటలకు లేటుగా వచ్చిన రెవెన్యూ అధికారులు ఒక ప్రొక్లేయినర్ నాలుగు లారీలను(రెండు లారీలు తప్పించుకుని వెళ్ళినవి) సీజ్ చేసి అక్కడ రైతులను పంచనామా చేసి నివేదికను పై అధికారులకు పంపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారం రోజులుగా అక్రమంగా మట్టి రవణా చేస్తున్నారని రెవెన్యూ అధికారులకు పోలీసు అధికారులకు పిర్యాదు చేస్తున్నప్పటికీ నిమ్మకు నీరెత్తి నట్లుగా వ్యవహారిస్తున్నారని ఆర్ అండ్ బి రోడ్డుకి తోలుతున్నామని చెప్పి వెంచర్లకు అమ్ముకుంటున్నారని ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. రెవెన్యూ అధికారులు సైతం నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా పిర్యాదు చేస్తే మాకేంటి ఈ టార్చర్ అంటూ భాద్యతారహితంగా వ్యవహారిస్తున్నారని విసుగ్గుంటున్నారని అన్నారు. కబ్జా దారులు మట్టి తరలించడంతో పాటు ఆ భూమిని ఆక్రమించి ఆ దారి గుండా పొలాలకు వెళ్లే రైతుల దారిని సైతం కలుపుకుని వారికి దారి లేదని బెదిరిస్తున్నారని సత్వారమే ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ ఆస్తులను కాపాడటంతో పాటు అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కూడా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో శెట్టి రమేష్, ముత్యం సతీష్, శెట్టి వెంకట నారాయణ, శెట్టి చంద్రయ్య,శెట్టి సత్యనారాయణ, శెట్టి గోపి, వట్టెం తిరుపతయ్య, పెరుమాళ్ళ మట్టయ్య, దేవయ్య, కొండల్ రావు, సురేష్, నరేష్, విజయ్ రావు, మోహన సాయి, శివ, వెంకటేశ్వర్లు, భాను, రాము, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.